GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

శనివారం , జూలై 12, 2025 పేజీలు 3

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం

- జడ్పీ సీఈఓ దీక్ష రైనా



**టీ మీడియా,జులై11,బోనకల్లు :** బోనకల్లు మండలంలోని ముష్టికుంట ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ సీఈఓ దీక్ష రైనా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల కోసం తయారు చేసిన వంటలను తిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి కావాల్సిన వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని పాఠశాల హెచ్ఎం, సిబ్బందికి సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.రమాదేవి, ఎంపీఓ శాస్త్రీ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## కూతురుకు ఇల్లు గిఫ్ట్ డీడ్..

- కొడుకుపై మెయింటెనెన్స్ కేసు

**టీ మీడియా,జులై11%-%మునుగోడు :** ఉన్న ఇల్లుని కూతురు పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసి తమను పట్టించుకోవడం లేదని, తన ఇల్లు తనకే ఇప్పించాలని కోరుతూ కొడుకుపై ఆర్డీఓ ఆర్డర్ తెచ్చుకున్న సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో చోటుచేసుకుంది. దీంతో బాధిత కుటుంబం న్యాయం చేయాల్సిందిగా కోరుతూ శుక్రవారం గ్రామ పంచాయతీ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టింది. వివరాలు ఇలా ఉన్నాయి. సింగారం గ్రామానికి చెందిన కోడి చంద్రయ్యకు కొడుకు రాములు, కూతురు అలివేలు ఉన్నారు. ఇరువురికి వివాహాలయ్యాయి.అయితే ఇటీవలి కాలంలో కొడుకు రాములు తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని పేర్కొంటూ తండ్రి చంద్రయ్య ఆర్డీఓకు ఫిర్యాదు చేశాడు. కూతురుకు ఇల్లు గిఫ్ట్ డీడ్ చేయడంతో కొడుకు ఇల్లు ఖాళీ చేయాల్సిందిగా ఆర్డర్ కాపీ తెచ్చుకున్నాడు. 28 సంవత్సరాలుగా ఉమ్మడిగా నివాసం ఉంటున్న తమను పిల్లలతో సహా బయటకు పంపితే బ్రతికేది ఎట్లా అని కొడుకు రాములు ఆవేదన వ్యక్తం చేశాడు. చిన్నపిల్లలు ఉన్నారని చెప్పినా వినకుండా పదేపదే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలిపాడు. ఈ విషయంపై నల్లగొండ సివిల్ కోర్టును ఆశ్రయించడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు అప్పీల్ చేసినట్లు చెప్పాడు. వాస్తవాలు విచారించి తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నాడు.

## ప్లాస్టిక్ వాడకం నిషేధం

- మంత్రి తుమ్మల శంకుస్థాపనలు
- సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యం



**టీ మీడియా,జులై11ఖమ్మం:** సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి శుక్రవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో ముందుగా పర్యటించి మున్సిపల్ సాధారణ నిధులు 39.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం 54వ డివిజన్ విడిఓస్ కాలనీలో ఏర్పాటు చేసిన సేంద్రీయ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి రసాయనాలు, పురుగుల మందు వాడకుండా సహజ వనరులను ఉపయోగించి సాగు చేసిన ఆహారపు ధాన్యాలు, పప్పు దినుసులు, కల్తీలేని పండ్లు, కూరగాయలు వినియోగదారులకు తక్కువ ధరలకు ఒకేచోట అందుబాటులో ఉంచడం కోసం మన రాష్ట్రంలోనే మొదటిసారిగా ఖమ్మం జిల్లాలో సేంద్రియ మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణ సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన సేంద్రియ రైతు మార్కెట్ నందు ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధించామని, ఇక్కడ జూట్ కవర్లు, బట్ట సంచులు అమ్మడానికి మహిళా సమాఖ్య కొరకు ఒక స్టాల్ కేటాయించామని అన్నారు. రసాయనాలు, పురుగుల మందు వాడకపోవడం వల్ల సాగు ఖర్చు చాలా తగ్గుతుందని, వాతావరణం, భూగర్భ జలాల కాలుష్యం నుంచి కాపాడుతామని, అందరికీ ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన ఆహారం అందుతుందని అన్నారు.

మూసివేసిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రియ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు నేరుగా సేంద్రియ మార్కెట్ నందు రసాయనాలు, పురుగుల మందులు వాడకుండా పండించిన పంటను అమ్ముకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి. సేంద్రియ పద్ధతులలో సాగుచేసే రైతులను ప్రోత్సహించేందుకు ఈ మార్కెట్ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఎ. అలీం, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు, కార్పొరేటర్లు, ముత్తగూడెం సేంద్రీయ రైతు రామీరెడ్డి, కోయచలక సేంద్రీయ రైతు రామారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మీదుగా భరత్ గౌరవ్ స్పెషల్ టూరిస్ట్ ట్రైన్

**టి మీడియా,జులై 11,ఖమ్మం:** నగరంలో శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐ.ఆర్.సి.టి.సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్ మాట్లాడుతూ తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని , తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 19వ తేదీ నుండి జూలై 26వ తేదీ వరకు ప్రత్యేక ప్యాకేజీని "భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు . ప్యాకేజీ వివరాలు దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో( తిరువణ్ణామలై , రామేశ్వరం , మధురై , కన్యాకుమారి , త్రివేండ్రం , తిరుచ్చి , తంజావూరు ) ఈ యాత్ర జూలై 19 వ తేదీన ప్రారంభమై 26 వ తేదీ వరకు ఉంట్టుంది . దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14,100/- , 3 ఏసీ ధర 22300/- , 2 ఏసీ ధర 29200/- ఉంటుంది . ఈ యాత్ర సికింద్రాబాద్ , జనగాం , కాజీపేట , వరంగల్ , మహబూబాబాద్ , ఖమ్మం , మధిర , విజయవాడ , తెనాలి , ఒంగోలు , నెల్లూరు , గూడూరు , రేణిగుంట మీదుగా వెళ్తుంది . సౌకర్యాలు : రైలు , బస్సు , హోటల్ , అన్ని భోజనాలు ( ఉదయం అల్పాహారం , భోజనం మరియు రాత్రి భోజనం ) , వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు , ( అదనపు ఖర్చు లేదు ) , ప్రయాణ బీమా అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం . ప్రతి రైలు లో 639 మంది ప్రయాణికులు ఉంటారు . ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు . కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని




తెలియజేశారు . టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు ఈ క్రింది నెంబర్లను 9701360701 , 9281495845 , 9281495843 , 9281030749 సంప్రదించాలని కోరారు . మరిన్ని వివరణలకు www.irctc-tourism.com వెబ్సైట్ ని సంప్రధించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఐ.ఆర్.సి.టి.సి ( టూరిజం మానిటర్లు ఎం.శ్రీకాంత్ , కే.ప్రశాంత్ పాల్గొన్నారు .

## వెదురు బొంగుల కోసం వెళితే ప్రాణమే పోయింది



**టీ మీడియా,జులై11,వెంకటాపురం** :తెలంగాణ %-% ఛత్తీస్గడ్ సరిహద్దు అడవుల్లో బాంబుల భయం తొలిగి పోవడంలేదు.. అమాయకుల మరణాలు ఆగడం లేదు.. ఈనెల 4వ తేదీన చలిమెల గుట్టపైన వెదురు బొంగుల కోసం వెళ్లి ఐ ఇ డిపేలుడు ఘటనలో తీవ్ర గాయాలపాలైన గిరిజనుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ఏజెన్సీ గ్రామాల్లో మళ్ళీ భయం నెలకొంది. రెండు రాష్ట్రాల సరిహద్దు కర్రెగుట్ట సమీపంలోని చలిమేల గుట్టపై ఈ పేలుడు సంభవించింది..ఐ ఇ డి పేలిన ఘటనలో తీవ్ర గాయాలపాలైన కామయ్య అనే గిరిజనుడిని గుట్టపై నుండి స్థానికులు జోలే సహాయంతో కిందకు తీసుకొచ్చి ఆసుపత్రిలో చేర్చారు.. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.గత నెలలో కర్రెగుట్టను 20 రోజులకు పైగా జల్లెడ పట్టిన భద్రతా బలగాలు ఆ గుట్టపై ఉన్న మందుపాతరలు అన్ని నిర్వీర్యం చేశారు. కేవలం కర్రెగుట్ట ఒక్కటే కాదు.. ఆ ప్రాంతంలోని అణువణువు గాలించారు. అయినా పేలుళ్లు ఆగడం లేదు. ఆ పరిసర ప్రాంతాల్లోని గుట్టలపై కూడా మందుపాతరలు అమాయకుల ప్రాణాలకు ముప్పుతెస్తున్నాయి.. తాజాగా ఈనెల 4వ తేదీన పేలుడు సంభవించిన ఘటనలో ఓ గిరిజనుడు తీవ్రగాయాల పాలై చనిపోవడం కలకలం రేపింది.ఈ ఘటన తెలంగాణ %-% చత్తీస్గడ్ సరిహద్దు వెంకటాపురం మండలం చెలిమల గుట్టపై జరిగింది. ముక్కునూరుపాలెం గ్రామానికి చెందిన

మిగతా 3లో

## సిపిఐ మహాసభను జయప్రదం చేయండి

**-మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ**



**టీ మీడియా, జులై 11 ,పాలేరు పతినిధి:** తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామంలోభారత కమ్యూనిస్టు పార్టీ మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ అన్నారు. కొక్కిరేణి గ్రామంలో శనివారం ఉదయం 9 గంటలకు మండల మహాసభ నిర్వహించబడుతుందని ఈ మండల మహాసభకు కొక్కిరేణి గ్రామం అంతా ముస్తాబయింది ఎర్ర తోరణాలతో గ్రామం స్వాగతం పలుకుతుంది. అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు దండి సురేష్, జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు దంతాల బాలరాజు, చీమ రామకృష్ణ, ఇంటూరి వెంకటేశ్వర్లు, చావా వెంకట్రావు, జిల్లా మండల ముఖ్య నాయకులు పాల్గొంటారని మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు

**టీ మీడియా ,జులై 11, పాలేరు పతినిధి:** తిరుమలాయపాలెం మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా హాస్పటల్ అధికారులు మరియు సిబ్బంది నడుమ ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపర్డెంట్ కృపా ఉషాశ్రీ మాట్లాడుతూ జనాభా అధిక సంఖ్యలో పెరగడం వలన పరియావరణం, మానవాలికి ముప్పువాటిల్లే ప్రమాదం జరగొచ్చని పెరుగుతున్న జనాభాని నియాంత్రించటంకొరకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులై ఉండాలని. కుటుంబంలో ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలను మాత్రమే సంతానం కలిగి ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అలాగే బాల్యవివాహలు నేరమణి వాటిని ప్రోత్సహించవద్దని ఆడపిల్లలను మంచిగా చదివించి ఉన్నత స్థానాలకు పంపించాలని పెళ్లెందుకు తొందర స్థిరపడు ముందర , బిడ్డకు బిడ్డకు మధ్యన రెండు సంవత్సరాల కాల వ్యవధి పాటించాలని , తల్లికి పౌష్టికాహారం బిడ్డకు మేలని, చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని , అధిక జనాభా అనర్ధాలకు మూలమని , మేమిద్దరం మాకు ఇద్దరే,చిన్న కుటుంబం అపరిమితమైన ఆనందం అనే నినాదలను నినదిస్తూ హాస్పిటల్ లో డాక్టర్స్ సిబ్బంది కలిసి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ సి సూపర్డెంట్. డాక్టర్ కృప ఉషశ్రీ ,ఆర్ఎంఓ డాక్టర్ వైదేవి పీ హెచ్ సి డాక్టర్ మహేందర్ హెచ్ ఈ ఓ బి రామయ్య., నాగలక్ష్మి విజయలక్ష్మి నాగేశ్వరరావు వీరయ్య , శ్రీనివాస్ ఫార్మసిస్ట్ హాస్పిటల్ సిబ్బంది వసంతకుమారి, మమత పాల్గొన్నారు.

## రేగాను పరామర్శించిన మాలోత్ కవిత

**టి మీడియా, జులై 11, పినపాక ప్రతినిధి**



:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ బుధవారం స్వర్గస్థులయ్యారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత శుక్రవారం మృతురాలి చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులు అర్పించిరేగా కాంతారావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలోబూర్గంపాడు మాజీ జడ్పీటీసీకామిరెడ్డి శ్రీలత, కొండారెడ్డి,ముత్యం వెంకన్న గౌడ్,మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వైద్య శిబిరం



**టి మీడియా, జూలై 11, పినపాక ప్రతినిధి:** మణుగూరు సింగరేణి సేవా సమితి, సింగరేణి వైద్య విభాగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని పగిడేరులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 52 మంది గ్రామస్తులు, వృద్ధులు, పాఠశాల విద్యార్థి విద్యార్థులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బిపి షుగర్ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నియంత్రణ మందులను అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సులోచన, సేవా సమితి కోఆర్డినేటర్ కెవి మహేశ్వరరావు,స్టాఫ్ నర్స్, వార్డ్ బాయ్ రాము, డ్రైవర్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు



**టీ మీడియా,జులై 11,మరిపెడ:** మరిపెడ పురపాలక సంఘం పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని 9వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ ల వివరాలను పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు, సాధారణ ప్రసవలను ప్రోత్సహించాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. మరింత వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వ సూచించిన దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి బిల్లులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్లో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలు, మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూల్ ప్రకారం శానిటేషన్ నిర్వహించాలన్నారు. అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ కృష్ణవేణి, హౌసింగ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఉత్సాహంగా వన మహోత్సవం.

### మొక్కలు నాటిన చిట్టి చేతులు.

### ఆకట్టుకున్న వన మహోత్సవ అవగాహన ర్యాలీ.

**టి మీడియా, జూలై 11, ఖమ్మం:** పర్యావరణాన్ని పరిరక్షించాలని కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలని సందేశం ఇస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు శుక్రవారం వన మహోత్సవాన్ని బాధ్యతాయుతంగా, ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో , పాఠశాల మైదానంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా పాఠశాల విద్యార్థులు తమ చిట్టి చేతులతో పలు రకాల మొక్కలను నాటారు. తాము వివిధ రకాలుగా సేకరించిన మొక్కలను ప్రత్యేకంగా గుంతలు తీసి ఆ గుంతల్లో పూల మొక్కలు, పండ్ల మొక్కలు , ఆయుర్వేదం మొక్కలు , భవిష్యత్తులో నీడనిచ్చే మొక్కలను ఆనందోత్సవాలతో నాటారు. తొలుత పలు డివిజన్లో ,నగర పుర వీధులలో పాఠశాల చిన్నారులు వన మహోత్సవ అవగాహన ర్యాలీ ఉల్లాసంగా నిర్వహించారు. చేతిలో పలు రకాల సందేశాలను ఇచ్చే ఫ్ల కార్డులను చేత పూని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు. వన సంరక్షణ మన సంరక్షణ , నేచర్ కన్స్ట్రక్ట్ టీచెస్ యూ టు గ్రో, వృక్షో రక్షతి రక్షితః, చెట్లను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, వనాలు ఉంటేనే జనాలకు భవిష్యత్తు తదితర నినాదాలు ఉన్న ఫ్ల కార్డులతో ర్యాలీ అందరినీ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ భూమి మీద బ్రతికే మానవులతోపాటు అన్ని జీవులు ప్రాణ వాయువుతోనే జీవనం కొనసాగిస్తున్నాయని, ఆ ప్రాణవాయువును మనకు చెట్ల ద్వారానే వస్తున్నదని అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లు అయ్యేంతవరకు సంరక్షించాలని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు తమ పుట్టినరోజున తప్పనిసరిగా ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు సమాజంలోని ప్రతి ఒక్కరూ వన మహోత్సవాన్ని నిర్వహించి మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, పాల్గొన్నారు.

## పగిడేరులో సింగరేణి వైద్య శిబిరం

**టి మీడియా, జూలై 11, పినపాక ప్రతినిధి:** మణుగూరు సింగరేణి సేవా సమితి, సింగరేణి వైద్య విభాగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని పగిడేరులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 52 మంది గ్రామస్తులు, వృద్ధులు, పాఠశాల విద్యార్థి విద్యార్థులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బిపి షుగర్ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నియంత్రణ మందులను అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సులోచన, సేవా సమితి కోఆర్డినేటర్ కెవి మహేశ్వరరావు,స్టాఫ్ నర్స్, వార్డ్ బాయ్ రాము, డ్రైవర్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. తెల్లం మరియు జిల్లా కలెక్టర్.



**టి మీడియా, జూలై 11,చర్ల** :చర్ల మండలంలోని మారుమూల ప్రాంతం అయిన పూసుగుప్ప గ్రామంలో కోటిన్నర వ్యయంతో నిర్మించిన సంచార వైద్యశాల మరియు నూతన అంబులెన్స్ను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ ఎంకే సింగ్,ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ లు పాల్గొన్నారు. మారుమూల ప్రాంతంలో ఇంత గొప్ప వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని, జిల్లాఅధికారులనుగ్రామస్తులుఅభినందించారు. 24 గంటలువైద్యాధికారులు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజ్ వర్మ , తహసిల్దార్ శ్రీనివాసు ,ఎంపీడీవో యాదయ్య , ఎస్సైలు నర్సిరెడ్డి , కేశవ్ , మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించిన సిడిపిఓ

**టి మీడియా, జులై 11,పినపాక ప్రతినిధి:**అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని శుక్రవారం బూర్గంపాడు సిడిపిఓ రేవతి సందర్శించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అంగన్ వాడి కేంద్రం ఆవరణలో మునగ మొక్క నాటారు. అనంతరం వర్షాకాలంలో బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్ వైజర్ సావిత్రి, పంచాయతి సెక్రటరీ మధు, అంగన్ వాడీ టీచర్స్ హేమలత, కళ్యాణి, శారద, బాలింతలు పాల్గొన్నారు.



## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**టి మీడియా, జూలై 11,దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలం, తురుబాక గ్రామంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరిత గతిన మంచి నాణ్యతతో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి మరియు అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**టీ మీడియా,జులై11,సింగరేణి(కారేపల్లి) :**
కారేపల్లి క్రాస్‌రోడ్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా శనివారం ఆ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మతులతో కారేపల్లి టౌన్, విశ్వనాధపల్లి, కారేపల్లి రూరల్, గాంధీనగర్ ఫ్లీడర్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు



**టీ మీడియా,జులై11,సింగరేణి(కారేపల్లి):**
సింగరేణి మండల రేషన్ డీలర్లు శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ అనంతుల రమేష్ ను కలిశారు. ఆయనకు స్వీటు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో రేషన్ పరిస్థితిని తహసీల్దార్‌కు వివరించారు. పేదలకు రేషన్ సక్రమంగా అందించటంలో ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని డీలర్లను తహసీల్దార్ కోరారు. ఈకార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దారావత్ భద్రునాయక్, నాయకులు షేక్ అబ్దుల్‌మతీన్, గుగులోత్ మంగ్యానాయక్, వాంకుడోత్ దళ్‌సింగ్, బండల జానయ్య, నారాయణసింగ్, అజ్మీర మంగీలాల్ తదితరులు పాల్గన్నారు.

## విశ్వనాధపల్లిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్ పంపిణి



**టీ మీడియా,జులై11,సింగరేణి(కారేపల్లి) :**
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సిపార్స్‌తో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్‌ను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బాధితురాలికి పంపిణి చేశారు. విశ్వనాధపల్లికి చెందిన తాతా కృష్ణవేణి అనారోగ్యంకు గురై ఆసుపత్రిలో చేరింది. ఆసుపత్రి బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు వైరా ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకుంది. దీంతో ఎమ్మెల్యే సిపార్స్‌తో అమెకు సీఎంఆర్‌ఎఫ్ మంజూరైంది. ఆ చెక్‌ను బాధితురాలికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోటకూరి రాంబాబు, దమ్మాలపాటి రాంబాబు, పురం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని

## ఒంటరి మహిళ నిరసన దీక్ష



**టి మీడియా, జూలై 11,మధిర :**
అర్హురాలైన తనకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని పేర్కొంటూ ఓ ఒంటరి మహిళ ఖమ్మం జిల్లా మధిర తాసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన దీక్ష చేపట్టింది. మండలంలోని దెందుకూరు గ్రామం, దళిత కుటుంబానికి చెందిన ఎలిజాల శిరోమణి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని మధిర తాసిల్దార్ కార్యాలయం ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి దీక్షకు కూర్చుంది. అధికార పార్టీ నాయకులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ, అవకతవకులు పాల్పడుతూ తమకు ఇల్లు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. తమ గ్రామంలో రెండంతస్తుల బిల్డింగ్ ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినట్లు తెలిపింది.అంతేకాకుండా 10 నుండి 20 ఎకరాల భూమి ఉన్న రైతులకు కూడా ఇల్లు మంజూరు అయ్యాయని, కొత్త రేషన్ కార్డు రాని వారికి, ఒకే ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురికి కూడా ఇల్లు మంజూరు అయినట్లు తెలిపింది. పొలాలు పక్కా ఇల్లు ఉన్న వారే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులా అని ఆమె ప్రశ్నించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రతి గ్రామంలో ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు, ఇల్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇల్లు ఇస్తామంటే నిజమేనని నమ్మామని, కానీ తమ గ్రామంలో అలా జరగట్లేదని వాపోయింది. నీడ లేని తమ కుటుంబానికి దయచేసి ఇల్లు ఇప్పించాలని కోరింది.

## పారిశుధ్య సిబ్బందికి ఎమ్మెల్యేకిట్ల పంపిణీ



**టి మీడియా, జూలై 11,ఇల్లెందు :**
ఇల్లెందు మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పారిశుధ్య కిట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లెందు పట్టణం గోవింద్ సెంటర్ పాకాల రోడ్డు సెంట్రల్ డివైడర్ మధ్యలో, అలాగే చెరువు కట్ట లేక్ పార్క్ నందు మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక నాయకులు, మహిళా సంఘాలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ అంకుషావలి, డీఈ మురళి, మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ఎదలపల్లి అనసూర్య , పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు



### -మంజూరు చేయాలని సీపీఎం ధర్నా

**టి మీడియా, జూలై 11,మధిర:**
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మధిర తాసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శులు మంద సైదులు, పడకంటి మురళి మాట్లాడుతూ.. అనర్హులను అర్హులుగా ఎంపిక చేసే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేదలను నమ్మించి ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు తమ పార్టీలోకి వస్తే ఇల్లు ఇస్తామని చెప్పడం బాధాకరమన్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు అధికారులు అర్హులను అనర్హులుగా, అనర్హులను అర్హులుగా తారుమారు చేస్తున్నారని తెలిపారు.ప్రజా పాలన పేరుతో పాలన సాగిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పర్యవేక్షణతో ప్రజాపాలన కాస్త అవినీతి పాలనగా రూపాంతరం చెందిందన్నారు. వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య, మండల నాయకులు ఓట్ల శంకర్‌రావు, గౌరరాజు ధనలక్ష్మి, బాజినేని వెంకట నరసయ్య, వాడిత్య లాలు, అంగడాల అమరయ్య నాయుడు, శ్రీరాములు, మిరియాల నాగేశ్వర్‌రావు, వడ్డాణపు మధు, ఎలిజాల గోపినాథ్, వజ్రమ్మ, మదర్, బి.ధనలక్ష్మి పాల్గొన్నారు.



## పోలీస్ అధికారులను కలిసిన వర్తక సంఘం

**టి మీడియా, జూలై 11, పినపాక ప్రతినిధి:** పినపాక మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్ లో నూతనంగా ఏర్పడిన వర్తక సంఘం కమిటీ సభ్యులు అధ్యక్షుడు గుండు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్ పెక్టర్ వెంకటేశ్వరావు,సబ్ ఇన్స్ పెక్టర్ సురేష్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎక్స్ రోడ్ అభివృద్ధికి తమ వంతు సేవలు అందిస్తూనే,పోలీస్ శాఖ కు సహకరిస్తూ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి చర్యలు చేపట్టబోమని అధ్యక్షుడు సురేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ఉపాధ్యక్షుడు గీద సాయి, ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, గౌరవ సలహాదారులు వెన్న భాస్కర్ రెడ్డి, వలబోజు లక్ష్మణాచారి, సభ్యులు గోసంగి సురేష్,బూర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాన్ , కిరాణా షాపుల్లో పోలీస్ తనిఖీలు



**టీ.మీడియా,జూలై 11,చింతూరు:** చింతూరు మండలం చట్టి గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతూరు యస్. ఐ రమేష్ , సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం కిరాణా షాప్స్, హెూటల్స్, పాన్ షాపులను తనిఖీ చేశారు తనిఖీల్లో ఎటువంటి మత్తు పదార్థాలు దొరికినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటా మని తెలిపారు. పాఠశాలల కు, కళాశాలలకు 100 మీటర్ల దూరంలో, మత్తు పదార్థాల నిషేధిత, రక్షిత ప్రదేశంగా ప్రభుత్వం ప్రకటించారని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్ఐ రమేష్ సిబ్బంది శివ, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం

**టీ.మీడియా,జూలై11,చింతూరు:**
చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆర్థిక శాస్త్ర విభాగం అధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ , విద్యార్థులను ఉద్యేశించి మాట్లాడుతూ భారతదేశం సుమారు 146 కోట్ల జనాభాతో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నా మానవాభివృద్ధి సూచ్చిలో వెనుకబడి ఉందన్నారు .వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సదుపాయాలు పెరగడం వల్ల మానవ జీవితకాలం పెరగడంతో జననాల పెరుగుదల రేటు తగ్గినా జనాభా పెరుగుదల ఉందన్నారు.అర్థశాస్త్ర విభాగాధిపతి జి.వెంకటరావు మాట్లాడుతూ 1987 జూలై 11వ తేదీన నాటికి ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరుడంతో,1989 లో %ఖచీఉ% ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన జరపాలని ప్రకటించింది.ప్రస్తుతం ప్రపంచ జనాభా 8.2 బిలియన్లకు చేరిందనారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్.వై.పద్మ,యస్ .అప్పనమ్మ ,కె.శకుంతల,జి.హరతి,కె.శైలజ,యం.రామ్ మోహన్ రావు , జి.సాయి కుమార్, బి.శ్రీనివాసరావు, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## వెదురు బొంగుల కోసం వెళితే ప్రాణమే పోయింది

సోయం కామయ్య అనే గిరిజనుడు పేలుడు ఘటనలో తీవ్ర గాయాల పాలయ్యాడు.. కామయ్య సమీపంలోని చలిమేల గుట్టలపై కంక బొంగుల కోసం వెళ్ళాడు.. బొంగులు సేకరిస్తున్న క్రమంలో మందు పాతరలు గమనించకుండా ఎడమకాలు మందు పాతర పై పెట్టాడు.. ఈ క్రమంలో మందుపాతర పేలి కామయ్య కాలు నుజ్జునుజ్జయింది..పేలుడు శబ్దం విన్న స్థానికులు కామయ్య అరుపులు విని వెంటనే అక్కడికి చేరుకున్నారు.. నడవలేని విధంగా నిస్సహాయ స్థితిలో ఉన్న కామయ్యను జోలెకట్టి గుట్టపై నుండి కిందకు తీసుకొచ్చి ఆసుపత్రికి తరలించారు. అనంతరం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతున్న కామయ్య శుక్రవారం మృతి చెందాడు. మందుపాతర ల ముప్పు ఇంకా పొంచి ఉండడంతో ఏజెన్సీ గ్రామాల ప్రజలు భయంతో గజగజ వణికిపోతున్నారు.



# రుణంలో.. రణం

### వివో ఏ.. సభ్యుల మధ్య వార్

### రెండు రోజులు మల్లగుల్లాలు

**టీ మీడియా,జులై11,సింగరేణి(కారేపల్లి):** ఓ స్వయం సహాయక సంఘంకి రుణం ఇప్పించే విషయంలో వివో కి, గ్రూప్ సభ్యులకి మధ్య పెద్ద ఎత్తున తగదా చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. కారేపల్లి మండలంలోని ఓ మారుమూల ప్రాంతానికి చెందిన పదిమంది సభ్యులు గ్రూపు రూ.10 లక్షల రుణం కోసం సంబంధిత వివో తో శుక్రవారం బ్యాంకుకు వచ్చారు.రుణాల ఫార్మాలిటీస్ కాగితాలు పూర్తి చేసిన తర్వాత బ్యాంకు మేనేజర్ కు ఇచ్చారు. సదరు బ్యాంకు వారు మీ లోన్ ఇంకా పూర్తి కాలేదు,ఇంకా రూ.42,000 వరకు అప్పు ఉంది అని తెలిపారు. కంగుతిన్న గ్రూపు సభ్యులు మేము ప్రతి నెల డబ్బులు కడుతూనే ఉన్నాము అని చెప్పారు.దీంతోపాటు 10 లక్షలు 50 వేల కొత్త రుణం మంజూరు చేస్తున్నామని చెప్పారు. దీంతో మళ్ళీ కంగుతున్న గ్రూప్ సభ్యులు మాకు 10 లక్షలు అని చెప్పి 10 లక్షల 50 వేలు ఎలా రాశారని ప్రశ్నించారు.

**బయటకు వచ్చింది ఇలా**

గ్రూపు సభ్యులకు చెప్పకుండానే వివో ఏ రూ.10.50 లక్షలను కాగితాల్లో రాసింది. కొద్ది గొప్ప అందులో చదువుకున్న వారు లేకపోవటంతో ముందు గమనించలేదు. అందరూ బ్యాంకు మేనేజర్ దగ్గరికి వెళ్లిన తర్వాత గ్రూప్ సభ్యులకు తెలిపే క్రమంలో విషయం బయటకు తెలిసింది. తమకు పది లక్షలు అని చెప్పి పది లక్షల 50 వేలు ఎలా రాస్తారని వివో ని గ్రూప్ సభ్యులు నిలదీశారు.నీకు చెప్పానని వివో మాకు చెప్పలేదు మేమందరం ఇక్కడే ఉన్నాము కదా అంటూ వాదనకు దిగారు. ఇక్కడ నుండి బయటకు వచ్చారు.

**శనివారం చర్చలు**

రుణం రూ.10.50 లక్షలు రాసిన విషయంలో పెద్ద ఎత్తున వివో కి, సభ్యుల మధ్య వివాదం నెలకొనడంతో శనివారం వారి గ్రామంలో ఒప్పందం కుదుర్చుకునే విధంగా చర్చలు జరిపినట్టు తెలిసింది. విషయం పెద్ద ఎత్తున బయటకు వస్తే సమస్యలు వస్తాయనుకొని గోప్యంగా చర్చించుకుని రూ.10.50 లక్షలు ఇప్పిస్తానని,మిగిలిన బాకీ ని కడతామని హామీ ఇచ్చినట్లు సమాచారం. గ్రామం నుండి బ్యాంకుకు వచ్చి సంబంధించిన కాగితాలు అప్పగించి తిరిగి లోన్ ప్రాసెస్ మొదలుపెట్టారు. ఇకనైనా అధికారులు ఇట్టి విషయాలపై తగు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.